## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల    శుక్రవారం 6 డిసెంబర్ 2024    పేజీలు :5 వెల : 2.00


## ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ ఆవిష్కరణ..

# ఎలా అప్లై చేసుకోవాలంటే



ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆత్మగౌరవంతో బతకాలనే పేదల కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ కాలం నుంచి కాంగ్రెస్ కృషి చేస్తోందని చెప్పారు.రూ. 4వేలతో మొదలైన ఈ పథకం వైఎస్ హయాం వరకు 1లక్షా 21వేలకు చేరుకోగా.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 5లక్షలకు పెంచామన్నారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమలులో లోపాలు ఉండొద్దని సాంకేతికను జోడించామని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చెందాలనే ఉద్దేశంతో యాప్ ను తీసుకొచ్చామని తెలిపారు. విధి విధానాలను కూడా సరళీకృతం చేసి లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించామన్నారు. వారి స్థోమతకు అనుగుణంగా ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించి, పేదలకు న్యాయం జరిగేందుకు తీసుకోవాల్సిన అన్ని నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుందని చెప్పారు.

## అమ్మానాన్నలను పెళ్లిరోజే చంపిన కొడుకు




ఢిల్లీలోని నెబ్ సరాయ్‌లో బుధవారం ఘోరం చోటుచేసుకుంది.ఓ ఇంట్లో తల్లీదండ్రులతో పాటు కూతురు దారుణ హత్యకు గురయ్యారు. కొడుకు మాత్రమే ప్రాణాలతో మిగిలాడు. మార్నింగ్ వాక్ కు వెళ్లి వచ్చేసరికి ఈ ఘోరం జరిగిందని, తన తల్లిదండ్రులతో పాటు సోదరి కూడా చనిపోయిందని కన్నీటిపర్యంతమయ్యాడు. అయితే, ఈ ఏడుపు కొంత అసహజంగా అనిపించడంతో ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. తండ్రి అవమానించాడని, ఆస్తి మొత్తం అక్కకే రాసిచ్చే ప్రయత్నం చేస్తున్నారనే కోపంతో తల్లి, తండ్రి, అక్కలను తానే చంపేశానని వెల్లడించాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.తండ్రి తిట్టిండని కోపం పెంచుకున్న కొడుకు..నెబ్ సరాయ్ కి చెందిన రాజేశ్ కుమార్ (51) తన భార్య కోమల్?(46), కూతురు కవిత (23), కొడుకు అర్జున్ లతో నివాసం ఉంటున్నారు. ఈ నెల 4న రాజేశ్, కోమల్? ల పెళ్లి రోజు. అయితే, బుధవారం తెల్లవారుజామున రాజేశ్, కోమల్, కవితలు ఇంట్లో కత్తిపోట్లతో రక్తపుమడుగులో పడి ఉన్నారు. మార్నింగ్? వాక్ కు వెళ్లిన అర్జున్ తిరిగి వచ్చేసరికి మొదటి అంతస్తులో రాజేశ్?డెడ్?బాడీ, కోమల్, కవిత మృతదేహాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో కనిపించాయి. దీంతో అర్జున్ వెంటనే ఇరుగుపొరుగు వారిని అప్రమత్తంచేసి పోలీసులకు సమాచారం అందించాడు.అర్జున్ మాటల్లో తడబాటును గమనించిన పోలీసులు గట్టిగా ప్రశ్నించారు. దీంతో ఈ మర్డర్లు తానే చేసినట్లు అర్జున్ ఒప్పుకున్నాడు. చదువు విషయంలో తిడుతుండడంతో తండ్రిపై ద్వేషం పెరిగిందని చెప్పాడు. తండ్రి తనను తిడుతున్నా అమ్మ కానీ, అక్క కానీ తనకు మద్దతుగా నిలవకపోవడంతో తాను ఒంటరి వాడినని ఫీలయ్యానని చెప్పాడు. ప్లాన్ ప్రకారం నిద్రలో ఉన్న తల్లీదండ్రులతో పాటు సోదరిని పొడిచి చంపినట్లు పేర్కొన్నాడు.

## హైదరాబాద్ స్లమ్స్‌లో నివసించే వారికి అన్ని

# సదుపాయాలు కల్పిస్తాం మంత్రి పొన్నం




అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేలా ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం (డిసెంబర్ 5) హైదరాబాద్ కలెక్టరేట్?లో అర్హులైన లబ్ధిదారులకు మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు.జూబ్లీహిల్స్, ముషీరాబాద్ నియోజకవర్గం లోని 81 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ పట్టాలు అందజేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం కమలా నగర్?కు చెందిన 44 మంది లబ్ధిదారులకు, ముషీరాబాద్ నియోజకవర్గం బాకారంకు చెందిన 37 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకుంటామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. ఇక, హైదరాబాద్ స్లమ్ ప్రాంతాల్లో నివసించే వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధికి 8 వేల కోట్లతో డెవలప్మెంట్ పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. నగరంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్?ను అధిగమించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, తదితరులు హాజరయ్యారు.

## నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇళ్లులు కట్టించే

# బాధ్యత మాది ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి




ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో యువకులు ప్రాణాలు వదులుకుంటుంటే అది చూసి చలించి సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందని.. కానీ 10 సంవత్సరాలలో రాష్ట్రంలో ఎవరి బతుకులు బాగుపడలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్రం వచ్చిన పదేండ్ల తర్వాత మీ అందరి ఆశీర్వాదంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని.. మీకు అండగా ఉండాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు.బుధవారం నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన మహిళలకు ఎంత చేసినా తక్కువేనని అన్నారు.మహిళకు ఉన్నంత శక్తి విశ్వంలో మరెవరికి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తోన్న ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరు మీదే ఇస్తున్నామని తెలిపారు. నూటికి నూరు శాతం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లులు కట్టించే బాధ్యత మా ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. మహిళా శక్తి క్యాంటీన్లకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల రుణ సదుపాయం అందిస్తోందని తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## డ్రగ్స్ ట్రాఫికింగ్ వ్యవహారంలో ప్రముఖ

# నటుడి తనయుడు అరెస్ట్




అయితే మన్సూర్ అలీఖాన్ తనయుడు అలీ ఖాన్ తుగ్లక్‌తో పాటు మరో తొమ్మిదిమంది మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయ్యారు.పూర్తివివరాల్లోకి వెళితే డిసెంబర్ 3న డ్రగ్ సిండికేట్‌లో కీలక సభ్యుడు జిదాన్ జుబీన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ఈ విచారణలో నటుడు మన్సూర్ ఆలీకి ఖాన్ తనయుడు అలీ ఖాన్ తుగ్లక్ తోపాటు మరో 9మంది వ్యక్తులకి డ్రగ్స్ సప్లయ్ వ్యవహారంతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు.దీంతో పోలీసులు అలీ ఖాన్ తుగ్లక్‌తో సహా పది మందిని అరెస్ట్ చేశారు. ఇందులో ఏడుగురిని తమిళనాడులోని అంబత్తూరు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. అయితే తుగ్లక్ ముఠా ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయిని స్మగ్లింగ్ చేస్తోందని ఈ క్రమంలో మన్నాడికి చెందిన మహమ్మద్, జయముజీన్‌లు ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు పోలీసులు కోర్టుకి వెల్లడించారు.మహమ్మద్, జయముజీన్‌లు ఎక్కువగా కాలేజీ స్టూడెంట్స్, అలాగే ధనికుల పిల్లలని టార్గెట్ చేస్తూ డ్రగ్స్ అమ్మేవారు. అలాగే డబ్బు ట్రాన్సాక్షన్స్ కోసం జీపే, ఫోన్ పే వంటి యాప్స్ వినియోగించినట్లు సమాచారం. దీంతో పోలీసులు ఈ కేసుని మరింత లోతుగా విచారిస్తున్నారు. అయితే డ్రగ్స్ వివాదంలో మన్సూర్ అలీ ఖాన్ తనయుడు అరెస్ట్ కావడంతో రెండసార్లు జైలుకి వెళ్లి తుగ్లక్ ని కలిశాడు. దీంతో ఈ విషయం కోలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది.

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లి నాగరాజు ఎన్నిక



**జమ్మికుంట, డిసెంబర్ 05( మన వార్త)**:పోటాపోటీ , హోరాహోరీగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి నాగరాజు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నాగరాజు ఎన్నిక పట్ల గ్రామ ప్రజలు,యువకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి నేతగా ఎంతోమంది విద్యార్థుల సమస్యల పట్ల కొట్లాడి పరిష్కరింపజేసిన నన్ను నమ్మి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో సైతం నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికలలో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన యువతకు, కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యూ ఐ నాయకులకు, కార్యకర్తలకు, వివిధ కుల సంఘాల పెద్దలకు, విద్యార్థి సంఘాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికతో తనకు ఉన్న బాధ్యత మరింత పెరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడంతో యువతకు పెద్దపీట వేస్తుందని యువతి యువకుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా నరేష్ గౌడ్ ఎన్నిక



**జహీరాబాద్, డిసెంబర్ 5 (మన వార్తా):** యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా రంజోల్ నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు. రంజోల్ నరేష్ గౌడ్ జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నరేష్ గౌడ్ ను పార్టీ నాయకులు గుర్తించడంతో పాటు, ఈ మధ్య జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నరేష్ గౌడ్ ను సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు అప్పజెప్పిన బాధ్యతలను నిస్వార్థంగా నిర్వర్తిస్తూ, పార్టీ నాయకులతో, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## మెరుగైన వైద్య సేవలను అందించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..**



**హనుమకొండ జిల్లా కమలాపూర్ డిసెంబర్05(మనవార్తప్రతినిధి):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రి కి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రి లో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుండి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ఆస్పత్రికి సంబంధించిన విషయాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధురాలని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ పి.డి. శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**-ఎన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ డిమాండ్...**



**జమ్మికుంట, డిసెంబర్ 05, (మన వార్త ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని,నిరుపేదలైన విద్యార్థుల ఆశయాలను సహకారం చేయాలని రాష్ట్ర ఎన్.టీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని, దానికి నిదర్శనం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రియంబర్స్ మేంట్ ని విడుదల చేయకపోవడమే దానికి నిదర్శనమన్నారు.దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు విద్య అందాలని ప్రతి పేద విద్యార్థి ఉన్నతమైన విద్యను అందుకోవాలని గొప్ప సంకల్పంతో ఆలోచన చేసి రియంబర్స్ మేంట్ స్కీంని ఏర్పాటు చేశారని చెప్పారు. ఈరోజు అదే కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల నిరంకుశంగా విద్యార్థుల బంగారు జీవితాలతో చలగాటం ఆడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు చర్యగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును, ఉన్నత విద్య ను అందించాలనే దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న పూర్తి రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోనలకు తీవ్ర కార్యాచరణను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ, రాజు, దినేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్త పౌర్ణమి సందర్భంగా స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో 11 వార్షికోత్సవ వేడుకలు



**బోయిన్పల్లి డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో తేదీ. 15.12.2024 ఆదివారం రోజున శ్రీ దత్త పౌర్ణమి సందర్భంగా 11 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ శ్రీ దేవదాస్ స్వామి గురువు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బోయిన్పల్లి మండలం మరియు వేములవాడ మండలం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రసాదం స్వీకరించాలని తెలియజేశారు. మరియు ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా ముందుకు వచ్చినట్లయితే దేవదాస్ స్వామిని లేదా కమలాకర్ రెడ్డిని సంప్రదించగలరని తెలియజేశారు.

## అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా ర్యాలీ ప్రారంభించిన మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్

**మహబూబ్ నగర్. డిసెంబర్ 05. (మన వార్త ప్రతినిధి ) :**
డిసెంబరు 3 నుండి 9వ తేదీ వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ లైన్ స్కూల్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు అవినీతి వ్యతిరేక ర్యాలీ జరిగింది.ఈ ర్యాలీలో ఏసీబీ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు. అవినీతి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, సమాజంలో పారదర్శకతను పెంపొందించేందుకు పౌరులంతా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు.అవినీతిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ ముఖ్య పాత్ర పోషిస్తుందని మరియు స్ఫూర్తిదాయకమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, లింగస్వామి, ఎంఈవో లక్ష్మణ్ సింగ్, పోలీస్ లైన్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ శంభుప్రసాద్, ఆర్వీఎంఓ, బాలు యాదవ్, ఏసీబీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు

## అయ్యప్ప స్వామి మహా పూజకు ఎమ్మెల్యే కి ఆహ్వాన పత్రిక అందించిన అయ్యప్ప సేవా సమాజం



**మహబూబ్ నగర్. డిసెంబర్ 05.( మన వార్త ప్రతినిధి )**
శ్రీ అయ్యప్ప స్వామి మహా పూజ 27వ వార్షికోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ అయ్యప్ప కొండపై ఈ నెల 25 న జరిగే అయ్యప్ప మహా పూజ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి అయ్యప్ప సేవా సమాజం సభ్యులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, అయ్యప్ప సేవా సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ మహారాజ్ జయంతి జాతీయ పండుగగా నిర్వహించాలి ఈటెల రాజేందర్..



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 5 మన వార్త ప్రతినిధి**:బంజారా జాతి ఆరాధ్య దైవం సంత్ ఫిబ్రవరి 15 వ తేదీని జాతీయ పండుగగా నిర్వహించాలని కేంద్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు గజేంద్ర సింగ్ ని కలిసి వినతి పత్రం అందజేసిన ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, మహబూబాబాద్ మాజీ ఎంపీ ప్రొ. సీతారాం నాయక్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా అంబాల శ్రీకాంత్ ఎన్నిక




**ఎల్కతుర్తి డిసెంబర్ 5 ( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )**
కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత మొదటిసారిగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా అంబాల శ్రీకాంత్(బక్కి) ఎన్నికయ్యారు. అంబాల శ్రీకాంత్ మొదటి నుంచి పార్టీపట్ల విధేయత గల నాయకుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎనలేని అభిమానం కలిగి ఉండి మంత్రి పున్నం ప్రభాకర్ గెలుపు కోసం, మండలం నుంచి మెజార్టీ సాధించేందుకు కృషి చేశారు. ఈ అంశాలన్నీ యువతలో ప్రభావం చూపడంతో పాటు స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం, సమస్యల పరిష్కారం కోసం పోరాడే స్ఫూర్తి కలిగి ఉండడం శ్రీకాంత్ గెలుపుకు దోహదపడ్డాయి. శ్రీకాంత్ గెలుపు పట్ల మండలంలోయూత్ నాయకులు,పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సన్మానం..



**వేములవాడ, డిసెంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణం మహాలక్ష్మి వీధికి చెందిన ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రోడి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ, రైతులకు సేవ చేసే భాగ్యం కల్పించినటువంటి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలుపుతూ మాకు సన్మాన కార్యక్రమం చేసినటువంటి మహాలక్ష్మి వీధి చెందినటువంటి ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు అన్నారు రైతులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉండి ఆ కష్టాన్ని తీర్చే బాధ్యత వాది అని వారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సబ్సిడీని వారికి అందే విధంగా చూస్తామని వారు అన్నారు. రైతు ప్రభుత్వము రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. రైతులు రాజు చేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ అని వారన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ, దైత కుమార్, సాబీర్, గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, పరశురాం మరియు ముదిరాజ్ కులస్తులు తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఇన్నారం సాగర్..



**వేములవాడ, డిసెంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
యువజన కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఇన్నారం సాగర్ ఎన్నికయ్యాడు. రెండు నెలల క్రితం ఆన్లైన్ లో జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు బుధవారం వెలువడగా సాగర్ తన సమీప ప్రత్యర్థిలపై భారీ మెజారిటీతో విజయం సాధించాడు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యువకులకు ధన్యవాదాలు తెలిపాడు. ముఖ్యంగా తన గెలుపులో కీలక పాత్ర పోషించి తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాగర్ కు నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## భారీ మొత్తంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుంది...



**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..**
**-బెల్లంపల్లి నియోజకవర్గ విజయోత్సవాల కో-ఆర్డినేటర్..**

**మంచిర్యాల డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి )**
ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా ఈరోజు కన్నెపల్లి మరియు భీమిని మండలాల కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు బెల్లంపల్లి నియోజకవర్గ విజయోత్సవాల కోఆర్డినేటర్ దుర్గం భాస్కర్ హాజరై సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పది సంవత్సరాల %దీ=ా% దుర్మార్గపు పాలన అంతమై...కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా సందర్భంలో ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాల ను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో విజయోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలోని లక్షలాదిమంది రైతులకు సంబంధించిన రెండు లక్షల వరకు ఉన్న రుణాలను సుమారు 21 వేల కోట్లకు పైగా విడుదల చేసి మాఫీ చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగులకు సంబంధించి గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ చేయలేని పనిని 50 వేలకు పైగా ఉద్యోగాలు సంవత్సర కాలంలో భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి అదే విధంగా దేశానికి కూడా మంచి పేరు తేవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినప్పటికీ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం హర్షనీయమని పొగిడారు. రాష్ట్రంలోని ఉన్న నిరుద్యోగ యువతకు విద్యార్థులకు సంబంధించి నైపుణ్యం పెంపొంది విధంగా ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ స్కీం నీ ప్రవేశ పెట్టడం జరిగింది. మహిళలకు ఆర్థిక భారం తగ్గించే విధంగా ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ కే దక్కిందని అన్నారు. పేదలకు 200 యూనిట్ల విద్యుత్తుని ఉచితంగా అందివ్వడం జరిగింది అని అన్నారు .ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చినటువంటి ఉచిత బస్సు ప్రయాణం హామిని విజయవంతంగా అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదని అన్నారు. నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు సంబంధించినటువంటి మెస్ మరియు కాస్మొటిక్ చార్జీలను భారీ మొత్తంలో పెంచడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేస్తూ ప్రతిపక్ష పార్టీల అసత్య ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలంతా పార్టీ పట్ల క్రమశిక్షణ మరియు విధేయతతో ఉంటూ రాబోవు గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో విజయ డంకా మోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మండల అధ్యక్షులు పప్పుల రామాంజనేయులు భీమిని మండల అధ్యక్షులు గాదం లక్ష్మినారాయణ మాజీ ఎంపీటీసీలు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కోరిన కోరికలు తీర్చే స్తంభంపల్లి సాయినాథుడు....



**బోయిన్పల్లి డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి శ్రీధర్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో రశ్మిత అనే భక్తురాలు స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తులు సాయిబాబా ఆలయంలో మొదటిరోజు సాయినాథ్ ని దర్శించుకుని ముడుపు కట్టి అక్కడ ఉన్న రాగి చెట్టు మరియు దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్నట్లయితే కోరిన కోరికలు నెరవేరుతాయని అందుకే ఆ సాయినాధుని వద్దకు గురువారం రోజున అధిక సంఖ్యలో భక్తులు వస్తారని రశ్మిత అనే భక్తురాలు తెలియజేశారు. వారు కోరిన కోరికలు నెరవేరిన వెంటనే సాయిబాబాకు వారికి తోచిన విధంగా సహాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవదాస్ స్వామి మరియు స్తంభంపల్లి గ్రామ ప్రజలు భక్తులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సన్మానం



**వేములవాడ డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
గురువారం రోజున వేములవాడ పట్టణం మహాలక్ష్మి వీధికి చెందిన ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ ఈరోజు రైతులకు సేవ చేసే భాగ్యం కల్పించినటువంటి పెద్దలు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు మాకు సన్మాన కార్యక్రమం చేసినటువంటి మహాలక్ష్మి వీధి చెందినటువంటి ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు అన్నారు రైతులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉండి ఆ కష్టాన్ని తీర్చే బాధ్యత వాది అని వారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సబ్సిడీని వారికి అందే విధంగా చూస్తామని వారు అన్నారు. ఈరోజు రైతు ప్రభుత్వము రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. రైతులు రాజు చేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ అని వారన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ, దైత కుమార్, సాబీర్, గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, పరశురాం మరియు ముదిరాజ్ కులస్తులు తదితరులు ఉన్నారు.

## కురిమిళ్ల నారాయణ దశ దిన కర్మలో పాల్గొన్న TJMU సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 5 (మనవార్త ప్రతినిధి )**
కొత్తగూడెం: జిల్లా అధ్యక్షులు కురిమిళ్ల శంకర్ సోదరుడు కురిమిళ్ల నారాయణ దశ దిన కర్మ కార్యక్రమాన్ని బార్లీఫిట్ నందు వారి గృహంలో నార్వహీంచారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని నారాయణ చిత్రపటం వద్ద పూల గుష్పాన్ని సమర్పించి నివాళులర్పించార. ఈ కార్యక్రమంలో టీజీఎమ్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘానికి కురుమేల్ల నారాయణ చేసిన సేవలను గుర్తు చేస్తూ టీజేఎంయు యూనియన్ పక్షాన వారి కుటుంబానికి సానుభూతిని ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కురుమళ్ళ శంకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొప్పుల రమేష్, , జిల్లా కార్యదర్శి రామ నరసింహారావు,, నియోజకవర్గ ఇన్చార్జి ప్రేమ్ , , టౌన్ ప్రెసిడెంట్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఇన్నారం సాగర్



**వేములవాడ డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**యువజన కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఇన్నారం సాగర్ ఎన్నికయ్యాడు. రెండు నెలల క్రితం ఆన్లైన్ లో జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు బుధవారం వెలువడగా సాగర్ తన సమీప ప్రత్యర్థిలపై భారీ మెజారిటీతో విజయం సాధించాడు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యువకులకు ధన్యవాదాలు తెలిపాడు. ముఖ్యంగా తన గెలుపులో కీలక పాత్ర పోషించి తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాగర్ కు నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## రిటైర్డ్ ఏఈని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన మహిళా హోంగార్డ్



**-అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన పోలీసులు...**
**-పత్రిక ప్రకటన విడుదల చేసిన పట్టణ సిఐ వీరప్రసాద్.....**
**వేములవాడ డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ దేవస్థానంలో ఏఈ గా పనిచేసి రిటైర్డ్ అయినటువంటి ద్వారకా శేఖర్ దగ్గర, వేములవాడకు చెందినటువంటి హోంగార్డుగా పనిచేస్తున్నటువంటి వడ్ల అనూష అను వ్యక్తి తన భర్త ఆరోగ్యం బాగాలేదని అతని దగ్గర 3,50,000/- రూపాయలు అప్పుగా తీసుకున్నది. ఆరు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడంతో డబ్బుల గురించి అడిగితే ఆమె అతన్ని పెళ్లి చేసుకున్నదని తప్పుడు పెళ్లి పత్రిక మరియు మార్ఫింగ్ చేసిన ఫొటోలతో అసత్య ప్రచారం చేస్తూ ఐదు లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేసింది. పరువు పోతుందని భయపడి రిటైర్డ్ ఏఈ ఐదు లక్షల రూపాయలు అనూషకు ఇచ్చాడు. కానీ మళ్ళీ ఆమె అలాగే బెదిరిస్తూ మళ్ళీ రెండు లక్షల రూపాయలు ఇవ్వమని బెదిరించింది. దీనితో ద్వారకా శేఖర్ వేములవాడ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసు వారు కేసు నమోదు చేసి ఆమెను బుధవారం రిమాండ్ కి పంపారు.

## నూతన ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు సన్మానం

**శంకరపట్నం:-డిసెంబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులను శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల నాయకులు శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. మానకొండూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ షారుక్,శంకరపట్నం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా తాడికల్ గ్రామానికి చెందిన ఆడెపు అజయ్,ఉపాధ్యక్షులుగా కేశవపట్నం గ్రామానికి చెందిన పూరెల్ల ప్రశాంత్ లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. మరో మండల ఉపాధ్యక్షులుగా గొర్ల ఆంజనేయులు,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా గండికోట రవి ఎన్నికైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి గౌడ్, నాయకులు ఇస్సామొద్దీన్, బొంగోని శ్రావణ్, మొలంగూరి సదానందం,బొంతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



**బోయిన్పల్లి డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి శ్రీధర్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో గురువారం రోజున శ్రీశ్రీశ్రీ దేవదాస్ స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఘనంగా పూజా కార్యక్రమాలు మరియు అభిషేకములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరియు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి గురువారం రోజున నిర్వహిస్తామని ట్రస్టు సభ్యులు తెలియజేశారు. మరియు ఈ సాయిబాబా ఆలయానికి వచ్చిన భక్తులకు వారు కోరిన కోరికలు నెరవేరుతాయని అక్కడ ఉన్న గ్రామ ప్రజలు మరియు కోరికలు నెరవేరిన భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగురూజీ డాక్టర్ దేవదాస్, లక్ష్మి,స్వామి,ఎక్స్ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, కమలాకర్ రెడ్డి, గణేష్, రామకృష్ణ గౌడ్, రాములు, యాదగిరి, కరుణాకర్,నరేష్,రశ్మిత, లావణ్య,అజిత, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూటర్న్ ప్రభుత్వం ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ డిసెంబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూటర్న్ ప్రభుత్వం అని బి ఆర్ ఎస్ యూత్ వింగ్ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ అన్నారు గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలనపై తీవ్ర విమర్శలు చేసారు. ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్, యూటర్న్ ద్వంద వైఖరి, మోసపూరితమైన హామీలు నిస్సందేహమైన అబద్దాలతో ప్రజలను తెలంగాణను తప్పు త్రోవ పట్టించారాని, మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలె ప్రజా భవన్ పేరు పెట్టి ఓకే ఒక్కరోజు ప్రజా భవన్ కి వెళ్లి ప్రజా పాలనలో యూటర్న్ ,నాకు కాన్వాయ్ అవసరం లేదు నేను మీలో ఒకడినే అన్న ముఖ్యమంత్రి మాటకు యూటర్న్, ముచర్లలో 14 వేల ఎకరాల ఫార్మసిటీ ఫ్యూచర్ సిటీ విషయం లో యూటర్న్, లగచర్ల ఫార్మసిటీ విషయంలో అది ఫార్మ కాదు ఇండస్ట్రియల్ కారిడర్ అని యూటర్న్, ఆదానికి 100కోట్లు రిటర్న్ ఇచ్చేయడంలో యూటర్న్, 6 గ్యారంటీలు 13హామీల విషయంలో యూటర్న్, హైడ్రా ఏర్పరిచి పేదవారి ఇండ్లను కూలగొట్టి అన్న తిరుపతి రెడ్డి ఇంటి విషయానికి వచ్చేసరికి యూటర్న్,రేషన్ కార్డు ల విషయంలో యూటర్న్, రెండు లక్షల జాబుల విషయంలో యూటర్న్, పెన్షన్స్ వవిషయం లో యూటర్న్ మహిళలకి నెలకి 2500/- రూపయాల విషయంలో యూటర్న్ రుణమాఫీ విషయంలో దేవుళ్ళ సాక్షిగా మోసం,బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ల ఇంటికి వెళ్లి వారిని కాంగ్రెస్ లో చేర్చుకొని అది కాంగ్రెస్ కండువా కాదు దేవుని కండువా అని చెప్పించి కోర్ట్ ని ప్రజలని తప్పుద్రోవ పట్టే విధంగా అబద్దం. ఇలా ప్రతి విషయంలో తెలంగాణ ప్రతిష్ట దిగజర్చే విధంగా తెలంగాణ ప్రజలు ఆర్ధికంగా కోలుకోలేని విధంగా చెర్యలు చెబెట్టుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం రాక్షస పాలనని తలపిస్తుంది అని అన్నారు, ప్రశ్నించే ప్రతిపక్షాలను అరెస్టు చేస్తా అనే ఆలోచన మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు వెంటనే అందించాలి




**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్...**
**వేములవాడ డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణ కేంద్రంలో గురువారం రోజున స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో చాలామంది నిరుపేదలు ఇల్లు లేకుండా ఉన్నారని వారందరికి వెంటనే లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారుగత ప్రభుత్వ హయం నుండి డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని చాలా రోజులుగా సిపిఎం పార్టీ పేదల పక్షాన ప్రభుత్వాలపై పోరాటం చేస్తుందని అయినా గాని పాలక ప్రభుత్వాలకు పేదల మీద ప్రేమ కలగడం లేదని అన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి గత ప్రభుత్వ హయాంలో బస్సు డిపో దగ్గర ఉన్న అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూమ్ లను వాడుకలోకి తీసుకొచ్చి నిర్మించి పేదలకు ఇవ్వాలని అన్నారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూములు శిథిల వ్యవస్థకు వచ్చాయని అయినా గాని వాటిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారని మండిపడ్డారు వెంటనే వేములవాడ పట్టణంలో ఇల్లు లేని దాదాపు 3 వేల మంది పేదలకు మొదటి దశలోనే ఇల్లు కట్టించి వారిని ఆదుకోవాలని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ( సిపిఎం) ఆధ్వర్యంలో ఇల్లు లేని పేదలందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్, నాయకులు చిలుక బాబు, సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం...




**-బిడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు..**
**గజ్వేల్ డిసెంబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గురువారం నాడు రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచోద్యమ కరపత్రాలను దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు, భారత రాజ్యాంగం ద్వారానే అన్ని కుల వర్గాలకి రాజకీయ రంగంలో ఆమోదించారన్నారు. భారత రాజ్యాంగ 75 ఏళ్ళ ఉత్సవాలుగా భారత రాజ్యాంగంలో హక్కులను గ్రామాలలో,పట్టణాలలో యువకులు, నాయకులు విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందిస్తూ 60 రోజులపాటుగా కొనసాగుతుందన్నారు, ప్రతి గ్రామం మండలం జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగంపై అవగాహన పెంపొందిస్తామన్నారు, హాస్టల్స్,స్కూళ్లలాల్లో భారత రాజ్యాంగ పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు, సఫండ వర్గాలు ఈ భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని దళిత బహుజన ఫ్రంట్ తరుపున విజ్ఞప్తి గా చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, విలేకరులు, కనుక స్వామి, శ్రీనివాస్ మహేందర్, గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ఇల్లంతకుంట డిసెంబర్: 05 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ జేఏసీ నాయకులు అన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 7న నిర్వహిస్తున్న ఆటో పోస్టర్లను గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. మహాలక్ష్మి పథకం మూలంగా నష్టపోయి,ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో కార్మికులకు ప్రభుత్వం వెంటనే రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని పోషించలేక అప్పులు కట్టలేక ఆటో కార్మికులు పదుల సంఖ్యలో బలవన్మరణాలకు పాల్పడిన విషయం తెలిసిందే,కాంగ్రెసు ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తమ సమస్యలపై ఆటో బందు చేసి పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**గజ్వేల్ డిసెంబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 18 వ వార్డులో పాతూరి సతీష్ నాగరాణి దంపతుల కుమారుడు పాతూరి కళ్యాణ్ స్వామి నాలుగవ మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని అయ్యప్ప మాల ధారణ వల్ల సర్వపాపాలు తొలగిపోయి కోరిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు, అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించిన పాతూరి కళ్యాణ్ స్వామికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య గురుస్వామి, ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్ సి సంతోష్, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం..



**-డాక్టర్ చందు..**

**జమ్మికుంట, డిసెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**

కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం లో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వావిలాల, ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు మరియు ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి కోత,కుట్టులేని (ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్ల అనంతరం డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న వ్యక్తులకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వివరించారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు డిప్యూటీ డిఎంహెచ్ఓ హుజురాబాద్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సూపరిండెంట్ సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట, శ్యాం కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షారుక్



**శంకరపట్నం:-డిసెంబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ షారుక్ ఎన్నికయ్యారు.షారుక్ ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా షారుక్ మాట్లాడుతూ..యువతను చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.తనకు మద్దతు ఇచ్చిన మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ మరియు నాయకులకు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయంను పట్టించుకునే వాళ్లే లేరా




**హసన్ పర్తి డిసెంబర్ 05(మనవార్త ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల తహసిల్దార్ కార్యాలయంలో కొన్ని సంవత్సరాల కాలం నుండి ప్రైవేట్ వ్యక్తులదే హవా కొనసాగుతున్నది దీని విషయంపై గత కొన్ని రోజుల క్రితం స్థానిక తహసిల్దార్ సల్ల ప్రసాద్ కు కంప్లైంట్ ఇవ్వగా ఎలాంటి చర్య లేనందున జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ సెల్ లో కంప్లైంట్ ఇచ్చిన ఎలాంటి మార్పు రాలేదు హాసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు వ్యవహరిస్తూ ప్రభుత్వ అధికారులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. పహాని కావాలన్నా ఏ చిన్న పని కావాలన్నా పైసలిస్తేనే పని అవుతుందని ఇలా ఇష్టానుసారంగా చలాయిస్తున్నారు ప్రైవేటు వ్యక్తులు పనిచేసే వాళ్ల పేర్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కీ ట్విట్టర్ ద్వారా పంపిస్తామని హసన్పర్తి ఆయా గ్రామాల యూత్ సభ్యులు, ప్రజలు వాపోతున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన




**ఇల్లంతకుంట డిసెంబర్: 05 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట:పెరిగిన నిత్యవసర ధరలతో ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మిడ్ డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ కార్యాలయాల ఎదుట మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు.ఎంపీడీవో శశికళకు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రాజవ్వ,జుబేదా సంతోష,లత,వరలక్ష్మి,మంజుల,గిరిజ రోజా,బాలమణి,సుగుణ,లక్ష్మి,వసంత,వజ్రవా,దేవవ్వ,ముత్తవ,పోచవ్వ ఉన్నిసా బేగం,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ పై భగ్గుమన్న బీ ఆర్ ఎస్..




**-సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం..**

**జమ్మికుంట, డిసెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుతో హుజురాబాద్ నియోజకవర్గం ఒక్కసారిగా భగ్గుమంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు, జగదీశ్ రెడ్డి లతోపాటు టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను,నాయకులను అక్రమ అరెస్టులను నిరసిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట కేంద్రంగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో క్కలపల్లి రాజేశ్వరరావు, గందె రాధిక శ్రీనివాస్ లు ఆరోపించారు. గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆయన మాట్లాడారు. తన ఫోన్ టాపింగ్ జరుగుతుందంటూ పిటిషన్ ఇవ్వడానికి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కౌశిక్ రెడ్డి ఫిర్యాదు తీసుకోకుండా తిరిగి అతనిపైనే కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతుకలైన కౌశిక్ రెడ్డి, హరీష్ రావు లను అరెస్టు చేసి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తీరును ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును పక్కకు పెట్టి ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జమ్మికుంట లోని నిర్వహించిన సమావేశంలో జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్,గౌరవ కౌన్సిలర్లు గాజుల భాస్కర్,పాతకాల రమేశ్, బీ ఆర్ ఎస్ నాయకులు పొనగంటి మల్లయ్య,మద్ది సంపత్,భోగం వెంకటేష్,గౌరవ వార్డ్ అధ్యక్షులు,కార్యకర్తలు.వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో హుజురాబాద్ నియోజకవర్గం లోని పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశరథ్ నాయక్ కు ఘన సన్మానం..



**డిసెంబర్ 5 మనవార్త ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జర్పుల దశరథ్ నాయక్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు గిరిజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశరథ్ నాయక్ జాతి కోసం చేస్తున్న నిరంతర పోరాటానికి సరైన ఫలితం లభించిందని తెలిపారు.దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతి మరింత అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజన నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ నాయక్ సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు బాలకృష్ణ శంకర్ నరసింహ పాండు కృష్ణయ్య గణేష్ రాజు బీమన్ శ్రీను సాయి ఇలాగౌడ్ రమేష్ లక్ష్మయ్య గోపాల్ జైపాల్ జంగయ్య యాదయ్య చందు శ్రీకాంత్ అంజి జగన్ కుమార్ రాజు బన్సీ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు..




**-అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికీ చేరేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది..**

**-గ్రామాలల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

శాయంపేట మన వార్త (డిసెంబర్ 05)ఏడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజాప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎంతో బాధ్యతతో నిర్వర్తిస్తూ ముందుకు సాగుతుందని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికీ చేరేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం శాయంపేట మండలంలోని నరసింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, గోవిందాపూర్, పెద్దకోడెపాక, కొప్పుల, కాట్రపల్లి, రాజుపల్లి, అప్పయ్యపల్లి, హుస్సేన్ పల్లి గ్రామాలతో పాటు శాయంపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాయంపేటలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో కేవలం 7800 టీచర్ల కొలువులు ఇస్తే, ఇందిరమ్మ రాజ్యం లో వచ్చిన ఆరు నెలల్లోనే 11,062 ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు.అదేవిధంగా, సింగరేణిలో కారుణ్య నియామకాలు, 7090 కి పైగా మెడికల్ ఉద్యోగాలు, 8300కి పైగా రెసిడెన్షియల్ ఉద్యోగాలతో పాటు ఇంకా అనేక ఉద్యోగాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజాపాలనలో త్వరలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు.ఈ ప్రజా విజయోత్సవాల సందర్భంలో గ్రామాలల్లో జరిగిన అభివృద్ధిని నెమరువేసుకోవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే సూచించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇళ్లు ఇస్తామని తెలిపారు.తాము ప్రజా సేవకులమని నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకు 18 గంటల పాటు పని చేస్తున్నట్లు తెలిపారు. పలువురి రైతులకు ఉచిత మినుములు మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా పలువురు రైతులకు ఉచిత మినుముల బస్తాలను ఎమ్మెల్యే అందజేశారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాధు నాగరాజు శాయంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సాధు నాగరాజుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువా కప్పి, స్వీటు తినిపించి అభినందనలు తెలిపారు. శాయంపేట మండలంలోని అన్ని గ్రామాలల్లో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని ఈ సందర్భంగా నాగరాజుకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షునిగా శ్రీకాంత్..



**-జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం...**

**జమ్మికుంట,డిసెంబర్ 05( మన వార్త):**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా జమ్మికుంట మండల అధ్యక్షునిగా 21 మంది పోటీ చేయగా ఆ ఫలితాలను యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ డిసెంబరు 4 బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో 870 మెజారిటీ ఓట్లతో జమ్మికుంట పట్టణానికి చెందిన బుడిగె శ్రీకాంత్ హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండల అధ్యక్షునిగా గెలుపొందారు.యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 21 మంది పోటీ చేయగా, హెూరా హెూరీ పోటీలో తనకు యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు అండగా నిలిచి 870 ఓట్ల మెజారిటీతో గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. ఈ విజయం జమ్మికుంట మండల యువతీ యువకుల విద్యార్థిని విద్యార్థుల విజయమని నిత్యం వారి సేవలో నిమగ్నం అవుతానని బుడుగే శ్రీకాంత్ తెలిపారు.నా గెలుపుకు సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు.మా ప్యానెల్ గెలుపులో భాగంగా మా ప్యానెల్ జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్ కు కృషి కీలకమైందని శ్రీకాంత్ తెలిపారు.ఓటింగ్ లో పాల్గొని మమ్మల్ని ఆదరించి నన్ను ఆశీర్వదించిన ప్రతీ కార్యకర్తకు యువతీ యువకులకు విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయులందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానని శ్రీకాంత్ తెలిపారు.

## హుజూరాబాద్ యువజన కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా చల్లూరి విష్ణువర్ధన్..



**హుజూరాబాద్,డిసెంబర్ 05( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ యువజన కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా చల్లూరి విష్ణువర్ధన్ గెలుపొందారు.హుజూరాబాద్ 13 వ వార్డ్ చెందిన చల్లూరి విష్ణువర్ధన్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జాతీయ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు నిర్వించగా హుజూరాబాద్ అధ్యక్ష పదవికి 12 మంది పోటీ పడగా అందులో భారీ మెజార్టీతో వైస్ ప్రెసిడెంట్ గా గెలుపొందారు.యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పంజాల అరవింద్ గౌడ్ యువజన కాంగ్రెస్ మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ (జనరల్) మేకల రాజ్ కుమార్, రేణికుంట్ల సందీప్, వైస్ ప్రెసిడెంట్ (ఓ బీ సి) సంపంగి అరుణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ (మైనార్టీ) సాయిద్ సమీ, జనరల్ సెక్రటరీ (జనరల్) పంజాల రాజుఎర్రంశెట్టి అజయ్, సెక్రటరీ గంట కిరణ్ రెడ్డి ఎన్నికైనట్లు పూర్తి కమిటీ వివరాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చల్లూరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ నన్ను ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన యువకులకు కృతజ్ఞుడిగా ఉంటానని అన్నారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నా గెలుపుకి కృషి చేసిన అన్నతమ్ములకి, అక్క చెల్లెలకి, మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. విష్ణువర్ధన్ గెలుపు పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ విష్ణు వర్ధన్ కి శుభాకాంక్షలు తెలిపారు.

### హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ కి పట్టణ

## మండల అధ్యక్షులు కి సన్మానం



**హుజూర్ నగర్ డిసెంబర్ 5 మనవార్త**

మునిసిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల ద్వారా ఎన్నికైన నాయకులకు ఈరోజు హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన సంఘం నాయకులనూ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఓటింగ్ ద్వారా ఎన్నికైన నాయకులందరూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ పార్టీ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకపోవాలని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని ,ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ తరపున ఎన్నికైన వారికి కౌన్సిలర్లు సరిత వీరారెడ్డి, గంగరాజు, 25 వ వార్డ్ ఇంచార్జి సులువ.చంద్ర శేఖర్ తో కలిసి హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రవణ్ కుమార్, అసెంబ్లీ కార్యదర్శి పిల్లీ శివశంకర్, హుజూర్ నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు రెడపంగు రాము, మఠంపల్లి మండల యూత్ అధ్యక్షులు మలోతు. ప్రేమ్ కుమార్, చింతలపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిమేల లక్ష్మయ్య, గరెడేపల్లి యూత్ అధ్యక్షులు నకరికంటి సతీష్ లను ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు దగ్గుపాటి బాబురావు నందిగామ శ్రీను గొట్టిముక్కల రాములు, కస్తాల.రవీందర్, పార సాయినాయుడు, దగ్గుపాటి రమేష్ గుంజ గౌతం దశరథ్, కోలపూడి కమలాకర్ వినోద్, అరుణ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బైరం రమేష్



**గజ్వేల్ డిసెంబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

యూత్ కాంగ్రెస్ గజ్వేల్ మండల ఉపాధ్యక్షుడిగా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు బైరం రమేష్ ఎన్నికయ్యారు ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బైరం రమేష్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గురువారం గజ్వేల్ లో బైరం రమేష్ మాట్లాడుతూ ముందుగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అలాగే నా మీద నమ్మకంతో యూత్ కాంగ్రెస్ గజ్వేల్ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## సీఎం కప్ టోర్నమెంట్ లో ప్రతి ఒక్క క్రీడాకారుడు ఎన్రోల్మెంట్ చేసుకోవాలి



**జమ్మికుంట, డిసెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**

సీఎం కప్ టోర్నమెంట్ లో చేరడానికి లింక్. కరీంనగర్ జిల్లాలోని మండల వ్యాప్తంగా ఈనెల 7వ తేది నుండి నిర్వహించే సీఎం కప్ టోర్నమెంట్స్ గురించి జమ్మికుంట ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సీఎం కప్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రతి ఒక్క క్రీడాకారుడు ఎన్రోల్మెంట్ చేయించుకోవాలని జమ్మికుంట ఎంపీడీఓ భీమేశ్,తహసిల్దార్ రమేష్,కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు కోరారు.ఎన్రోల్ అయిన వారు మాత్రమే సీఎం కప్పు పోటీల్లో పాల్గొన్నందుకు అర్హులు అని చెప్పారు.ఈనెల ఏడో తారీఖు నుండి పోటీలు ప్రారంభించబడతాయని కావున గ్రామాలలోని ప్రతి ఒక్క క్రీడా కారులు (యువత మరియు పాఠశాల, కళాశాలల విద్యార్థులు)సీఎం కప్ టోర్నమెంట్ లో చేరడానికి లింక్ లో మొబైల్ నంబర్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసుకునేలా చర్యలు తీసుకోవలన్నారు.అలాగే, 7 మరియు 8 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో పోటీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయండి జరుగుతుందని తెలిపారు.మీ గ్రామ పంచాయతీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పీ ఈ టి లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని యువతను, సంఘాలను మరియు ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరారు.అనంతరం జమ్మికుంట పట్టణంలోని బారుల ప్రభుత్వ పాఠశాలలోని క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ హేమలత , పిడిలు పిఈటిలు,ఎస్పై ఆరోగ్యం,ప్రైవేట్ పాఠశాలల పి ఈ టీలు పాల్గొన్నారు.

## వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



**వేములవాడ, డిసెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని ముఖ్య కూడళ్లలో వాహనాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై నడుపుతున్న వాహనాలు ప్రతి ఒక్కరు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అనుకోని ప్రమాదం ఎదురైతే హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదం నుండి కొంతమేర ఉపశమనం పొందవచ్చు అని అన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## భవిష్యత్తూ తరాలకు సారవంతమైన నేలలను అందిచడం అందరి బాధ్యత..



**జమ్మికుంట, డిసెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**

మాట్లాడుతూ రైతు సంక్షేమ సంఘాలు మరియు ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ వ్యవసాయ రంగం లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతులు అందరూ సమీష్టిగా ఐక్యంతో ఒక్కటై ఈ ప్రకృతి వ్యవసాయం ను కనుమరుగవకుండా వుండేలా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు కూడా దీనిలో భాగం అవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ అనుబంధ శాఖకు అనువదించేలా మరియు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు, రైతు సహకార సంఘాల రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వర్గం లో ముఖ్యమైన ప్రతినిధులుగా వుండి మీ యొక్క అమూల్యమైన, విలువైన సూచనలు ఇవ్వాలని కోరారు.మానవాళికి ప్రకృతి ప్రసాదించిన సహజ వనరుల్లో నేల ఒకటి, నేల మనకు తల్లితో సమానం, కనుక నేలతల్లి, భూమాత అని సంభోదిస్తాం. నేల ఎన్నో రకాల సూక్ష్మ జీవులకు ఆవాసాన్ని కల్పిస్తుంది. కానీ ప్రస్తుతం వ్యవసాయ రంగం పరంగా నేల తల్లిని కాపాడుకోవడం భవిష్యత్తూ తరాల వారికి సారవంతమైన నేలలను అందిచడం అందరి బాధ్యత అని తెలిపారు. ఆ దిశగా వెళ్ళల్లంటే రైతులు ప్రకృతి వ్యవసాయ వైపు మొగ్గు చూపాలని కోరారు.నిర్వహణ పై దృష్టి పెట్టాలనే నేపథ్యం పై రైతులతో పాటు ప్రతి ఒక్కరికి నేల మరియు దాని యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలని కోరారు.అంతే కాకుండా రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన రావడం కోసం దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు 30000 కృషి సఖీలు ( మహిళలు) ద్వారా శిక్షణ ఇచ్చే విధంగా 10000 జీవ వనరుల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పురుగు మందులు లేకపోవడం వల్ల నాణ్యమైన పంటను పండించడం వల్ల ఆరోగ్యం ను మెరుగుపరుచుకునే దిశగా ముందుకు వెళ్ళే విధంగా ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించబోతునట్లు తెలిపారు.అలాగే గ్రామ నవ నిర్మాణ సమితి సంస్థ ను 1974 లో స్వర్గీయ శ్రీ పరిపాటి జనార్ధన్ రెడ్డి గారు స్థాపించి యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంస్థ స్వర్ణోత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంస్థ యాభై సంవత్సరాలలో కృషి విజ్ఞాన కేంద్రం మరియు ఇతర ప్రాజెక్ట్స్ ద్వారా గ్రామిణాభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్యం %డ% విద్య మొదలగు వాటిపై అవగాహనా కల్పిస్తూ సేవ చేశామని తెలిపారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా...

**–టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కళ్యాణకర్ నర్సింగరావు..**



**గజ్వేల్ డిసెంబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ప్రభుత్వ అసమర్ధ పాలన ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేయడం అనైతికమని జిల్లా టిఆర్ఎస్ నేత కళ్యాణాకర్ నర్సింగారావు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నర్సింగరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకొని రజాకారుల పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో లగచర్ల ప్రజలు తిరగబడ్డ మాదిరిగా తెలంగాణ యావత్ ప్రజలు తిరగబడే రోజు దగ్గరలో ఉన్నాయని అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం నువ్వు చేసిన ఓటుకు నోటు కేసులో నిన్ను జైలుకు పంపిస్తే ఈ పాటికి నువ్వు ఏ జైల్లో ఉండేవాడివో అని ఆయన అన్నారు. అనుక్షణం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవకేతన జీవితాన్ని అంకితం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు ను ఈరోజు అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని టిఆర్ఎస్ నేత కళ్యాణ్ కర్ నర్సింగరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చింత శ్రీనివాస్, అజీజ్ ,అల్వాల శ్రీను, కరీముద్దీన్, బాకీ స్వామి ,షరీఫ్ ,నవాజ్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

## సంధ్య థియేటర్ ఘటన అల్లు అర్జున్ టీంపై కేసు



పుష్ప 2 సినిమా సంధ్య థియేటర్లో ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన సంఘటనపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. 105, 118 %దీచీూ% చట్టం కింద కేసు నమోదు చేసినట్లుగా పోలీసులు పేర్కొన్నారు.ఈ ఘటనలో అల్లు అర్జున్ భద్రత సిబ్బంది వైఫల్యంతో పాటు ఆయన వ్యక్తిగత సిబ్బంది ముందస్తు సమాచారం పోలీసులకు ఇవ్వక పోవడంగా ఈ సంఘటన జరిగింది.అల్లు అర్జున్ వస్తున్న సమయం విషయంలో ఆయన టీం పోలీసులకు సరైన సమాచారం ఇవ్వక పోవడం వల్లే భద్రత ఏర్పాటు చేయలేక పోయినట్లుగా పోలీసులు చెబుతున్నారు. అందుకే అల్లు అర్జున్ టీంపై కేసు నమోదు అయ్యింది. అంతే కాకుండా థియేటర్కి అల్లు అర్జున్ వంటి పెద్ద స్టార్ వస్తున్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహించినట్లుగా పోలీసుల ప్రాధమిక విచారణలో వెల్లడి అయ్యింది.పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్కి అల్లు అర్జున్ వచ్చిన సమయంలో భారీ ఎత్తున అభిమానులు రావడంతో పోలీసులు వారిని అదుపు చేయలేక పోయారు. దాంతో రేవతితో పాటు ఆమె తనయుడు శ్రీ తేజ తొక్కిసలాటలో గాయ పడ్డారు. ఆసుపత్రికి తరలించేప్పటికి రేవతి మృతి చెందగా, శ్రీ తేజ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి ఇంకా సీరియస్గానే ఉన్నట్లుగా కుటుంబ సభ్యులు చెబుతున్నారు.